క్లుప్తంగా...

9న మెగా జాబ్‌మేళా

రసూల్‌పురా: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఈ నెల 9న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు 90 కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు.

బీజేవైఎం అధికార ప్రతినిధిగా రత్నాకర్



సికింద్రాబాద్: మహంకాళి జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధిగా సీతాఫల్‌మండికి చెందిన రత్నాకర్‌ను నియమించినట్లు సోమవారం మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ.. అధికార ప్రతినిధిగా తనకు లభించిన పదవి మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖరరెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, నాదేశ్వర్‌రెడ్డి, కన్నభిరామ్ పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతులకు నివాళి



నివాళులర్పిస్తున్న అసోసియేషన్ నాయకులు

అడ్డగుట్ట: ఒడిశా రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. సోమవారం లాలాగూడలోని క్యారేజ్ వర్క్‌షాప్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నివాళులు అర్పించారు. అసో సియేషన్ జోనల్ అధ్యక్షుడు ఇబ్రాహీమ్, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ శ్యామ్ రావు, వర్క్‌షాప్ డివిజన్ అధ్యక్షుడు అరవింద్, ప్రదీప్ కుమార్, సాయిలు, సంతోష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభం

అమీర్‌పేట: బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ నెల 20న కల్యాణం జరుగనున్న నేపథ్యంలో మొదటగా పెయింటింగ్ పనులు ప్రారంభించారు. ఆలయంతో పాటు వసతి గృహాలు, బోనాల కాంప్లెక్స్ పెయింటింగ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. కల్యాణ మహోత్సవానికి ఇంకా 15 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టనున్న పనులపై ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ పనులను బుధవారం మంత్రి తలసాని పరిశీలిస్తారని అధికారులు తెలిపారు.

ఆస్పత్రిలో అన్నదానం



ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదరగుప్తా జన్మదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ గాంధీఆస్పత్రి ప్రాంగణంలో సోమవారం అన్నదానం చేశారు.

–గాంధీఆస్పత్రి

CITATION
IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT SEDAM
OS.No. 40/2022

Bhimayya V/s Chinnamma

To,

1. Chinnamma W/o Sayappa D/o Lachmayya Pujari Age: 65 Years, Occ: House Hold and Agriculture, R/o H.No. 37/74/1A Niridmet X Road, J.J.Nagar, Secunderabad (TS). Phone No.9396295511
2. Savita D/o Chinnayya Pujari (Waddar) W/o Sabanna Age: 65 Years, Occ: House Hold R/o Near Ambedkar Bhavan Ist block Kodla Tq: Sedam Dist: Kalaburagi

Where as bhimayya S/o Lachmayya Pujari (Waddar) Age: 64 Years, Occ: Goundi R/o 4-6-3 Choli girni Sedam Tq: Sedam Dist: Kalaburagi has filed above suit against you both and others for partition and separate possession of his 1/4th share in suit property H.No.3-1-79 New/ 3-1-70 Old Lakshmi Narayan Temple Road Sedam Tq: Sedam Dist: Kalaburagi and declaraloin sale deed not binding etc.

Therefore you are hereby summoned to appear in this court on 12.07.2023 at 11 A.M. either in person or by an Advocate duly instructed and to file written statement if any.

Take notice that in default of your appearance on the day mentioned above the matter will be decided in your absence.

Given under my hand and the seal of the court on this the Day of 03.06.2023.

By the order of Court
Sd/- R Narayanreddy
Advocate for plaintiffs.

వర్షాకాలం.. సహాయక చర్యలకు సిద్ధం

- అందుబాటులోకి వాహనాలు, సుశిక్షితులైన రక్షణ సిబ్బంది
- బాధ్యులుగా ఇంజినీరింగ్ అధికారులు
- జీహెచ్‌ఎంసీ ముందస్తు ఏర్పాట్లు



సిద్ధంగా ఉన్న వాహనాలు

డివిజన్	అధికారి	ఫోన్ నెంబర్
1 అడ్డగుట్ట	సీహెచ్ వేణు	7331151747
2. తార్నాక	బి.వెంకటేశం	7995009116
3. మెట్టుగూడ	పి.విశ్వతేజ	7995007412
4.సీతాఫల్‌మండి	ఎస్.కౌశిక్	7995009108
5. బౌద్ధనగర్	వి.శశిధర్‌రెడ్డి	7337557269

సికింద్రాబాద్: వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులు తక్షణ రక్షణ చర్యలు చేపట్టడం కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో భారీ వర్షాలు కురిసిన సందర్భాల్లో అత్యవసర చర్యలు చేపట్టేందుకు అవసరమైన వాహనాలను సోమవా రం సిద్ధం చేశారు. వరద ఉధృతి పెరగడం, నాలాలు పొంగి జనవాసాలు ముంపునకు గురవడం, రహదారులపై చెట్లు నేలకొరగడం తదితర సందర్భాల్లో తక్షణ చర్యల కోసం వాహనాలతో పాటు అవసరమైన సిబ్బంది, పనిముట్లను అందుబాటులో ఉంచారు. డివిజన్‌కు ఒకటి చొప్పున నియోజకవర్గం మొత్తం ఐదు వాహనాలు అందుబాటులోకి తెచ్చారు.

తక్షణ చర్యల కోసం...

వరద సహాయక చర్యలతో పాటు, భారీ చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన సందర్భాల్లో వాటిని తొలగించేందుకు ఇందులోకి సుశిక్షితులైన సిబ్బందిని రంగంలోకి దింపుతారు. బస్తీలు, చిన్నపాటి రహదారుల్లోకి వెళ్లేందుకు ఆటోలు, భారీ వృక్షాలు నేలమట్టం అయిన సందర్భాల్లో వెళ్లేందుకు డీసీఎం వంటి భారీ వాహనాలను సహాయక చర్యల నిమిత్తం అందుబాటులోకి తెచ్చేందుకు సమాయత్తం అవుతున్నారు. ముంపు ప్రమాద సమయాల్లో వరదనీరును సాఫీగా తరలించడం, బాధితులను రక్షిత ప్రాంతాలకు తరలించడం, చెట్లు, స్తంభాలు నేలకూలడం, రహదారులపై గోతులు పడడం వంటి సందర్భాల్లో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు సంసిద్ధం అవుతున్నారు.

ముందస్తు ఏర్పాట్లు చేశాం..

అత్యవసర వాహనాలు, అవసరమైన సిబ్బంది, పనిముట్లను అందుబాటులోకి తెచ్చాం. రెండు రోజుల్లో చేసి ఐదు డివిజన్లలో వాహనాలను అందుబాటులో ఉంచుతాం. భారీ వర్షాలు కురిసిన సందర్భంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేశాం. వరదనీటి నిల్వలు, ట్రాఫిక్ సమస్యలు, వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడం వంటి సందర్భాల్లో ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులకు సమాచారం అందించాలి.

–టీ.దశరథ్, డిప్యూటీ కమిషనర్

రాష్ట్రంలో అన్ని కులాలకు సమప్రాధాన్యం



అల్పాహారాన్ని అందిస్తున్న కోలేటి

రాంగోపాల్‌పేట్: తెలంగాణాలో ముఖ్యమంత్రి అన్ని కులాలు, మతాల వారికి సమ ప్రాధాన్యత నిస్తూ అందరి సంక్షేమం కోసం పాటు పడుతున్నారని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. సోమవారం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కోలేటి జన్మదిన వేడుకలు ఎంజీరోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసిన అనంతరం పేదలకు అల్పాహారాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధి కోసం కేసీఆర్ పాటు పడుతున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాజకీయ పార్టీ కూడా వైశ్యులను పట్టించుకోలేదని కేసీఆర్ మాత్రం రాజకీయంగా ప్రాధాన్యమిస్తూ నామినేటెడ్ పదవుల్లో భాగస్వామ్యం కల్పిస్తూ వస్తున్నారని అన్నారు. వైశ్యులు వివిధ సంస్థలతో సేవా కార్యక్రమాలు చేస్తున్నా అందరు ఐకమత్యంతో కలిసి వస్తే రాజకీయంగా మరింత ప్రాధాన్యం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్మన్ నార్ల దీపక్, గౌరిశెట్టి మునీందర్, మోరంశెట్టి శ్రీనివాసులు, కర్నాటి వెంకటేశ్వర్లు, రవికుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అత్యంత పకడ్బందీగా ఓటరు జాబితా



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన దశరథ్

సికింద్రాబాద్: పకడ్బందీ వివరాలతో ఓటర్ల జాబితా డ్రాఫ్టురోల్ రూపొందిస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు బూత్ లెవల్ ఏజెంట్ల వివరాలు అందించాలని సికింద్రాబాద్ ఎన్నికల అధికారి దశరథ్ పేర్కొన్నారు. సోమవారం జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ కార్యాలయంలో ఆయన వివిధ రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎప్పుడు లేని విధంగా ఓటర్ల జాబితా రూపకల్పన కోసం ఈసారి అత్యంత పకడ్బందీగా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మృతి చెందిన వారిపేర్లను తొలగించడం, చిరునామా మార్పులు, సరైన ధృవీకరణలు అందించడం చేసుకోవచ్చునని చెప్పారు. ఓటర్లు పేర్లను నమోదు చేసుకున్న సందర్భంలో ఇంటి నెంబర్లను మరోమారు సరి చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సహాయ ఎన్నికల అధికారి హేమలత, ఎన్నికల విభాగం ఇన్‌చార్జి జభుజేందర్‌బాబు, నాయకులు రాజసుందర్, ప్రవీణ్, ప్రకాశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుత్ విజయోత్సవ సభ



కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు

సికింద్రాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం సీతాఫల్‌మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్లో విద్యుత్ విజయోత్సవ సభ జరిగింది. సికింద్రాబాద్ ప్యారడైజ్ డివిజనల్ ఇంజినీర్ ఎం.శ్రీధర్ నేతృత్వంలో జరిగిన విజయోత్సవాల్లో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత విద్యుత్‌శాఖ సాధించిన ప్రగతిని వివరించారు. విద్యుత్ బోర్డు వినియోగదారుల కోసం తీసుకున్న సంచలనాత్మక నిర్ణయాలు, విద్యుత్ ఉత్పత్తి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అంశాలను సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు మహేశ్, దుర్గాప్రసాద్, ఆదినారాయణ, చంద్రశేఖర్, నరపథ్‌సింగ్, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు మట్టంరాజు, రుక్మిణి, రమేశ్, జలమండలి డీజీఎం వై.కృష్ణ పాల్గొన్నారు.

మోదీ పాలనలో అన్ని రంగాల్లో మార్పులు

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



సురేఖను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రహ్లాద్ జోషి

రసూల్‌పురా: ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనలో దేశంలో అనేక రంగాల్లో మార్పులు జరిగాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం క్లాసిక్ గార్డెన్‌లో సోమవారం మల్కాజ్‌గిరి పార్లమెంటరీ అవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కాలనీల సంక్షేమ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత యూపీఏ పాలనలో అధికారంలో ఉన్న ప్రధాన మంత్రి, అధికారాలు లేవని అధికారంలో లేని వారు అధికారం చేలాయించారని వ్యంగంగా అన్నారు. గత తొమ్మిదేళ్ల మోదీ పాలన సుస్థిరంగా కొనసాగిందని జన్‌ధన్ యోజనా ఖాతాలు, డిజిలైజేషన్, జాతీయ రహదారుల అభివృద్ధి, మహిళా సాధికారత, వ్యాక్సిన్, పీపీఈ కిట్స్ తయారీ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యాక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు సంపన్నులుగా మారారని పేదలు పేదలుగా మిగిలిపోయారని విమర్శించారు. తెలంగాణ సీఎం అమలు చేస్తున్న ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందని ఆ విషయాలను ప్రజలు తెలుసుకోవాలన్నారు.ఈ సమావేశంలో బోర్డు నామినేటెడ్ సభ్యులు జే. రామకృష్ణ, శ్యాంసుందర్ గౌడ్, అధికార ప్రతినిధి బిఎన్, శ్రీనివాస్, భానుక నర్మద, పద్మజా, సుష్మిత శంకరావు, విజయరామ రావు. రజిని రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలోకి విజయరామారావు కుమార్తె..

కంటోన్మెంట్: మాజీ మంత్రి విజయరామరావు కుమార్తె డాక్టర్ గుండే సురేఖ బీజేపీలో చేరగా ఆమెను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం అదే సమావేశంలో పాల్గొన్న మంత్రి కిషన్ రెడ్డితో విజయరామారావు, సురేఖ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుత బీజేపీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన కంటోన్మెంట్ వాసిగా తన కూతురిని రాజకీయాల్లో తీసుకురావడం గమనార్హం. దీంతో కంటోన్మెంట్ బీజేపీ టికెట్ ఆశిస్తున్న మహిళా నేతల్లో మరొకరు పెరిగారు. గతంలో ఆలంపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రజనీ రెడ్డి సైతం కొన్నాళ్లుగా కంటోన్మెంట్ బీజేపీలో కీలకంగా పనిచేస్తూ వచ్చే ఎన్నికల్లో టికెట్ ఆశిస్తున్నారు.

కంటోన్మెంట్ సందర్శన..

కంటోన్మెంట్: కేంద్రంలో గత తొమ్మిదేళ్లుగా బీజేపీ సాధించిన విజయాలను ప్రజలకు చేర వేయాల్సిన అవసరం ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ అన్నారు. నగర పర్యటనలో భాగంగా కంటోన్మెంట్‌కు వచ్చిన ఆయన కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో మడ్‌ఫోర్ట్‌లో నిర్మాణంలో ఉన్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించేందుకే తాను నగరానికి వచ్చానన్నారు. కంటోన్మెంట్‌లో సుమారు రూ.5.90 కోట్ల కేంద్ర నిధులతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం సాగుతోందన్నారు.

ఆస్పత్రి ఏర్పాటుపై బాధ్యత తీసుకుంటా

- ఎమ్మెల్సీ కవిత



కవితతో మాట్లాడుతున్న మాణికేశ్వర్‌నగర్ వాసులు

లాలాపేట: మాణికేశ్వర్‌నగర్‌లో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటుపై తాను బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్సీ కవిత హామీ ఇచ్చారు.గతేడాది మృతి చెందిన తెలంగాణ జాగృతి నాయకులు శ్రీనివాస్ సంవత్సరికం కార్యక్రమానికి సోమవారం ఆమె మాణికేశ్వర్‌నగర్‌కు రాగా విషయం తెలుసుకున్న మాణికేశ్వర్‌నగర్ అఖిల పక్షం నాయకులు, బస్తీ వాసులంతా కవితను కలిసి ఆస్పత్రి ఏర్పాటుపై చొరవ చూపాలని వినతి పత్రం ఇచ్చారు. బస్తీలో ఖాళీగా ఉన్న స్థలం తమదంటూ ఓయూ అధికారులు హాస్పిటల్ ఏర్పాటును అడ్డుకుంటున్నారని కవిత దృష్టికి తీసుకెళ్లారు. ఆమె మాట్లాడుతూ.. వడ్డెర బస్తీలో హాస్పిటల్ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే, ఓయూ వైస్ చాన్సలర్, మంత్రులతో మాట్లాడి హాస్పిటల్ ఏర్పాటుకు తానే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినతి ఇచ్చిన వారిలో ఆలకుంట హరి, వేముల శ్రీనివాస్, ఆలకుంట లింగయ్య, కృష్ణ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సీఈవో మధుకర్‌నాయక్

రసూల్‌పురా: సుస్థిర భవిష్యత్ కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కంటోన్మెంట్ వర్క్‌షాపులో బోర్డు ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు బోర్డు అనేక చర్యలు చేపట్టిందన్నారు. బోర్డు శానిటరీ సూపరింటెండెంట్ ఎం. దేవేందర్ మాట్లాడుతూ.. వాడేసిన ప్లాస్టిక్ తొలగించేందుకు కంటోన్మెంట్ బోర్డు అనేక కార్యక్రమాలు చేపట్టడంతో సత్ఫలితాలు వచ్చాయన్నారు. అనంతరం మహావీర్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ అధ్యక్షుడు వినోద్ సంచేటి, సభ్యులు మడ్‌ఫోర్ట్ ప్రాంతంలో ర్యాలీ నిర్వహించి సీఈవో చేతుల మీదుగా కాటన్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరింటెండెంట్ అఫ్జల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మహేందర్, చౌహాన్, అమిత్, దాఫేదార్లు రాజేష్ గణేష్, చిరంజీవి, నరసింహ్మా రాజు పాల్గొన్నారు.

పుట్టిన రోజున మొక్క నాటండి



సదస్సులో ప్రతిజ్ఞ చేయిస్తున్న రిజిస్ట్రార్

ఉస్మానియా యూనివర్సిటీ: పుట్టిన రోజున ఒక మొక్క నాటాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఓయూ ఎన్‌ఎస్‌ఎస్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థల ఆధ్వర్యంలో దూరవిద్య కేంద్రం సెమినార్ హాల్లో ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారం అనే అంశం పై జాతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సమీన్ అధ్యక్షత వహించగా రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రపంచ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. లీల లక్ష్మారెడ్డి, నర్సింహారెడ్డి, డా.శివకుమార్, డా.తల్లాడ భాస్కర్, జేఎస్‌ఆర్ అన్నమయ్య, డా.వాగ్దేవి, అనురాధ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష పుష్పార్చన

రాంగోపాల్‌పేట్: మోండా కుమ్మరిగూడలోని రాజరాజేశ్వరీదేవి అమ్మవారి దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు సోమవారం వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. మధ్యాహ్నం చండీహోమం, సాయంత్రం 7 గంటలకు పదోషకాల పూజ, నీరాజనము మంత్ర పుష్పము తదితర పూజలు నిర్వహించారు. బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ ఈవో అన్నపూర్ణ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్త వీరలక్ష్మి, ఎస్ ఎస్ కుమారి, గందె సక్కుబాయి, గున్నాల ప్రభావతి సత్సంగ్ పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న ఈవో అన్నపూర్ణ

పెండింగ్ ఇన్సెంటివ్‌ను విడుదల చేయాలి



విజయ డెయిరీ ఎదుట ధర్నా చేస్తున్న పాడి రైతులు

లాలాపేట: పెండింగ్‌లో ఉన్న రూ. 4 ప్రోత్సాహకాన్ని (ఇన్సెంటివ్) వెంటనే విడుదల చేయాలని సోమవారం లాలాపేటలోని విజయ డెయిరీ వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పాడి రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 2020 నుంచి ఈ ప్రోత్సాహకం రైతులకు అందడం లేదని రాష్ట్ర వ్యాప్తంగా పశుపోషణపై 25.82 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు. పశుపోషణ, దాణా ఖర్చులు, ట్రాన్స్‌పోర్టు వ్యయం విపరీతంగా పెరిగిపోయి రైతులు అప్పుల బాధతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాబట్టి ప్రోత్సాహకాన్ని రూ. 4 నుంచి రూ. 7 కు పెంచి వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు రూ.10 లక్షల బీమా సదుపాయం కల్పించాలన్నారు. అనంతరం విజయ డెయిరీ అధికారి మల్లయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. శ్రీనివాస్, ధర్మారెడ్డి, నారాయణ, నాగేశ్వర్‌రావు, వెంకటేష్, వీరమల్లు, రాజయ్య పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



నర్సింగ్(ఫైల్)

అడ్డగుట్ట: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు వివరాల ప్రకారం. అడ్డగుట్టలోని శాస్త్రినగర్‌కు చెందిన నర్సింగ్ (47) గతంలో ప్లంబర్ పని చేసేవాడు. కొంతకాలంగా మద్యానికి బానిసై ఇంట్లోనే ఉంటున్నాడు. ఆదివారం రాత్రి భార్యతో గొడవ పడ్డాడు. సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయం ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆలస్యంగా గుర్తించిన కుటుంబ సభ్యులు నర్సింగ్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలంటూ వినతి



కలుషిత నీరు చూపిస్తున్న దృశ్యం

అడ్డగుట్ట: డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సరఫరా అవుతున్న కలుషిత నీటితో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని సోమవారం మారేడుపల్లి జలమండలి కార్యాలయంలో డీజీఎంకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సాయినగర్, సీ–సెక్షన్లలో దాదాపు పది రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుందని అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. వినతి ఇచ్చిన వారిలో పాకాల యాదగిరి, రషీద్, ఖాసీం ఉన్నారు.


సీట్లను అమ్ముకునే కాలేజీలపై చర్యలు తీసుకోవాలి



ఉస్మానియా యూనివర్సిటీ: నిబంధనలకు విరుద్ధంగా కోట సీట్లను అమ్ముకునే ఇంజినీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల శ్రీనివాస్‌గౌడ్, రవికిరణ్ సోమవారం ఉన్నత విద్య మండలి కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. అక్రమంగా సీట్లు అమ్ముకుంటున్న ఇంజినీరింగ్ కాలేజీలపై క్రిమినల్ కేసులను నమోదు చేయించి గుర్తింపును రద్దు చేయాలన్నారు. నిబంధనల ప్రకారం 70 సీట్లు కన్వీనర్, 30 సీట్లను యాజమాన్యం కోటలో భర్తీ చేయాలి.. కానీ నిబంధనలను తుంగలో తొక్కి కౌన్సెలింగ్ ప్రారంభం కాకముందే లక్షల రూపాయలకు సీట్లను విక్రయిస్తున్నారని ఆరోపించారు. సీట్ల విక్రయంలో ఇంజినీరింగ్ కాలేజీలను కట్టడి చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

రెగ్యులరైజేషన్‌పై సీఎంతో మాట్లాడతా..

- వర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులకు మంత్రి సబితా రెడ్డి హామీ



ఉస్మానియా యూనివర్సిటీ: ఉద్యోగాల రెగ్యులరైజేషన్ అంశంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చిస్తానని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులకు హామీ ఇచ్చారు. సోమవారం ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని కోరుతూ ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కాలేజీ నుంచి ఎన్‌సీసీ గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి నివాసానికి వెళ్లి తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. జూనియర్, డిగ్రీ, పాలిటెక్నికల్ కాలేజీల కాంట్రాక్టు అధ్యాపకులను పర్మనెంట్ చేసి కేవలం వర్సిటీల అధ్యాపకులను నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. అధ్యాపకుల కొరతతో కొట్టుమిట్టాడుతున్న వర్సిటీలకు కాంట్రాక్టు అధ్యాపకులను పర్మనెంట్ చేయడంతో పూర్వవైభవం వస్తుందని మంత్రికి వివరించారు. వారి వినతిని పరిశీలించిన మంత్రి ఉద్యోగాల రెగ్యులరైజేషన్ కోసం నోట్ ఫైల్ చేసి త్వరలో సీఎం కేసీఆర్‌తో చర్చించి న్యాయం జరిగేల చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. డా.పరుశురామ్, డా.ధర్మతేజ, డా.వేల్పుల కుమార్, డా.రామేశ్వర్, వివిధ కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220378
9912220379